**పత్రికాప్రకటన** **కాకినాడ, నవంబర్ 24, 2019 .**

ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులు (బధిరులు)కు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని వృద్ధిలోకి రావాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఆదివారంనాడు కాకినాడ సాంభమూర్తినగర్ లోగల ప్రభుత్వ బధిరుల హైస్కూల్ 65వ వార్షికోత్సవ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ మురళీధర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలనగావించారు. ఈ సందర్భంగా కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు 152 మంది వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప సంగతని, వీరు ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవి విరణ చేసిన వారు, ఇంకా ఉద్యోగాలు చేస్తున్నావారు ఉన్నారని, వీరందరూ ఎంతో అభివృద్ధిలోకి వచ్చారని, వార్షికోత్సవం సందర్భంగా ఈ పాఠశాలకు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇక్కడ చదివిన వీరందరూ పాఠశాలను గుర్తుపెట్టుకుని, దూరం నుండి వచ్చి కలవడం ఒక గొప్ప విషయమని, దీని కంటే ముఖ్యంగా ఇప్పుడు చదువుతున్న 77 మంది చిన్నారులను కలిసి వారికి స్ఫూర్తి నివ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. మనం చెప్పే మాటలు వారికి వినబడకపోయిన, వారి చెవులకు వెళ్ళవని, చెవులున్నవారు మనం చెప్పినవి వింటున్నారనే గ్యారెంటీ లేదని, వింటున్నట్లు నటించవచ్చని, ఒక వేళ విన్నా అర్థంకాకపోవచ్చని కలక్టర్ తెలిపారు. ఈ చిన్నారులను చూస్తుంటే వీరి చెవులకు వినపడకపోయినా హృదయంతో వింటున్నారని, సమాధానం ఇస్తున్నారని కలక్టర్ అభినందించారు. పూర్వ విద్యార్థులు వారు చదువుకున్నప్పట్నించీ ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారో వీరికి మార్గదర్శకాలు ఇవ్వాలని, వారి అనుభవాలు పంచుకోవాలని కలక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు మాట్లాడుతూ చిన్నారులకు వినికిడి శక్తి లేకపోయినా పట్టుదల, దీక్షతో చదివి వృద్ధిలోకి వస్తున్నారన్నారు. ప్రభుత్వం వీరికి విద్యాపరంగా అన్ని సౌకర్యాలు కలుగజేస్తుందని, మంచి మార్కులతో ఉత్తీర్ణలవుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.యం. వెంకటేశ్వరరావు, పూర్వపువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పత్రికాప్రకటన** **కాకినాడ, నవంబర్ 24, 2019 .**

ప్రతి సోమవారం నిర్వహించే ' స్పందన ' ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ నెల 25వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

( సమాచార శాఖ చే జారీ )